Sri J. HARI BABU
S-3, SAIKUNJ Apartments
Abid Nagar,Akkayyapalem,
VISAKHAPATNAM - 16




To
Sri Pamidimukkala Anand
Flat No 404. SriSatyaSaiNilayam
D.No 6-66 Old Malkajgiri
OPP: Ramamandir
Hyderabad-47

RSBS

రాష్ట్ర సూర్యబలిజ సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ పైడిముక్కల ఆనంద్ గారికి

ప్రముఖ సంఘీయులందరూ కలిసి రాష్ట్ర సూర్యబలిజ సంఘాన్ని ఏర్పాటు చేసి, రిజిష్టర్డు చేయించి తేది. 10.3.2002 నాడు హైదరాబాదులో సమావేశమై ఎన్నికలు జరిపించి యున్నారు. రాష్ట్ర మంతటి నుంచి అనేకమంది సంఘీయులు హాజరైనారు. విశాఖపట్నం నుండి అధ్యక్షులుగా శ్రీ బండి నరసింహారావు గారు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జక్కుల హరిబాబు గారు, ఉపాధ్యక్షులుగా హైదరాబాదు నుండి శ్రీ పువ్వుల శ్రీరామ వరప్రసాదరావు(రిటైర్డు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్) గారు, రాజమండ్రి నుండి శ్రీ చిత్తజల్లు స్వామిరావుగారు, సంయుక్త కార్యదర్శులుగా హైదరాబాదు నుండి శ్రీ తీగల పార్థసారథి ప్రసాద్‌గారు మరియు పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ నుండి శ్రీ సిద్ధాబత్తుని పరబ్రహ్మం గారు, కోశాధికారిగా హైదరాబాదు నుండి శ్రీ యండమూరి ఆంజనేయ ప్రసాదు గార్లు ఎన్నుకోబడ్డారు.

ఇక గౌరవ సలహాదారులుగా హైదరాబాదు నుండి శ్రీ యండమూరి చక్రధరరావు (రిటైర్డు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్) గారు, పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ నుండి శ్రీ మైనం వేంకటేశ్వరరావు గార్లు ఎన్నుకోబడ్డారు. రాష్ట్ర సూర్యబలిజ సంఘం కార్యవర్గ సమావేశాలు విశాఖపట్నంలో తే.22.6.2002 ది ని, ఖమ్మంలో తే.15.9.2002 దిని, హైదరాబాదులో తే.24.11.2002 దిని, కాకినాడలో తే.6.4.2003 దిని జరుపబడినవి. మరియు తేది. 27.7.03 దిని హైదరాబాదులో వార్షిక సర్వసభ్య సమావేశం జరిపించడమైనది. ఇంకనూ మచిలీపట్నంలో తే.16.1.2004 దిని, హైదరాబాదులో తే.14.3.2004ది, తే.8.8.2004 మరియు 14.11.2004 దిని కార్యవర్గ సమావేశాలు జరిగాయి.

కోస్తా ఆంధ్రలో ఎన్నో సమస్యలతో ఎప్పటి నుండో సతమతమవుతున్న తూర్పు గోదావరి జిల్లాలో సంఘం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం నుంచి ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాం. జనవరి 2003 నుండి ఎంతగానో శ్రమించి జంటనగరాల సూర్యబలిజ సంఘ అధ్యక్షులు క్రీ॥శే. వల్లం వెంకటేశ్వరరావు గారు, రాష్ట్రసంఘం అధ్యక్షులు శ్రీ బండి నరసింహారావు గారు, నేను ఆ జిల్లాలో యున్న ప్రముఖ సంఘీయులను స్వయంగా కలిసి సంఘ ఆవశ్యకతను వారికి తెలియజేసి, తే.6.4.2003 దిన రాష్ట్ర సూర్యబలిజ సంఘం కార్యవర్గసమావేశంతో పాటు తూర్పుగోదావరి జిల్లా సంఘీయుల సమావేశం ఏర్పాటు చేశాం. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రముఖ సంఘీయులు శ్రీ దాసరి కేశవులు గారు, శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు గారు, శ్రీ మైనం వెంకటేశ్వరరావు గారు, శ్రీ పువ్వుల శ్రీరామ వరప్రసాదరావు గారు, శ్రీ యండమూరి చక్రధరరావు గారు వగైరా పెద్దలు సభనుద్దేశించి ప్రసంగించారు. సంఘ ఆవశ్యకతను సంఘీయులకు తెలియజేసి, సంఘ ఆవిర్భావానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర సూర్యబలిజ సంఘం ఏర్పాటు అయిన తరువాత విశాఖపట్నం సూర్యబలిజ సంఘం, జంటనగరాల సూర్యబలిజ సంఘం సమిష్టి కృషి వలన కాకినాడ పట్టణంలో సూర్యబలిజ సంఘం ఏర్పాటు కాబడినది. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రముఖ న్యాయవాది శ్రీ ఏలూరి సుబ్రహ్మణ్యం గారి ఆధ్వర్యంలో సంఘం ఇప్పటికి చక్కగా నడుపబడుచున్నది.

తే.17.11.2002 ది గుంటూరులో జరుపబడిన సమావేశం, వివాహవేదిక మరియు తే.18.1.2004ది గుడివాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశాలకు రాష్ట్రసూర్యబలిజ సంఘం తరపున హాజరై, సంఘీయులను ఉత్సాహపరచి, రాష్ట్ర సంఘం కార్యక్రమాలను వివరించడం జరిగింది. 2002 సం॥ నుండి 2004 సం॥ వరకు రాష్ట్ర సూర్యబలిజ సంఘ అధ్యక్షులు శ్రీ బండి నరసింహారావు గారు రాష్ట్రంలో వివిధ పట్టణాలలో యున్న మన సంఘాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ, ఆయా సంఘ పెద్దలతో తరచుగా సంప్రదింపులు జరుపుచూ, సాన్నిహిత్యాన్ని పెంపొందించుకొనుటకు మా వంతు కృషి మేము చేశాము, సంఘ అభివృద్ధికి తొడ్పడ్డాం. రాష్ట్ర సూర్యబలిజ సంఘంగా రిజిష్టర్డు కాబడిన తరువాత రెండవసారి 2005 ఫిబ్రవరి నెలలో రాష్ట్ర సంఘానికి ఎన్నికలు జరిపించి శ్రీ దాసరి కేశవులు గారిని అధ్యక్షులు గాను, శ్రీ చిత్తజల్లు స్వామిరావు, శ్రీ యండమూరి ఆంజనేయ ప్రసాద్ గార్లను ఉపాధ్యక్షులు గాను, కీర్తి శేషులు శ్రీ వల్లం వేంకటేశ్వరరావు గారిని ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ వల్లం సత్యనారాయణ, శ్రీమతి యాళ్ళ మహాలక్ష్మి గార్లు సంయుక్త కార్యదర్శులుగాను మరియు కోశాధికారిగా శ్రీ జక్కుల హరిబాబుగారు ఎన్నుకోబడ్డారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీ పువ్వుల శ్రీరామ వరప్రసాద్ రావు గారు ఐ.ఎ.ఎస్.(రిటైర్డు),హైదరాబాద్; డా॥ దాసరి హనుమంతరావు గారు, శ్రీ గంపల శ్రీక్రిష్ణ రాజారావు గార్లు, హైదరాబాద్; శ్రీ పమిడిముక్కల ఆనంద్ గారు, మంచిలి; శ్రీ మద్దుల రామ్మోహనరావు గారు, గుడివాడ ; శ్రీ కాళే రామకృష్ణ, అమలాపురం శ్రీ మరడాపు రామారావు, విశాఖపట్నం; శ్రీ సిద్ధాబత్తుని సూర్యప్రకాశరావు, చీరాల గార్లు ఎన్నుకోబడ్డారు. ఇంకా ఎక్స్ ఆఫిషియో సభ్యులుగా శ్రీ మైనం వేంకటేశ్వరరావుగారు,పెనుగొండ; శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు గారు,మచిలీపట్నం; శ్రీ చదలవాడ సుబ్రహ్మణ్యంగారు,గుంటూరు; శ్రీ బండి నరసింహారావు గారు, విశాఖపట్నం ఎన్నుకోబడ్డారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లం వెంకటేశ్వరరావు గారు, జాయింట్ సెక్రటరి శ్రీ వల్లం సత్యనారాయణగార్లు ఇరువురు ఒకే సంవత్సరంలో స్వర్గస్తులైనారు. వారి స్థానంలో ఎవరిని కో-అప్ట్ చేసుకోలేదు. విశాఖపట్నం నుండి శ్రీ ఎం.రామారావుగారు కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నేను కూడా రాజీనామా పత్రం పంపించినాను. అయినప్పటికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయలేదు. రాష్ట్ర సంఘం పాలక వర్గ, కార్యవర్గ సభ్యుల పదవి కాలం రెండు సంవత్సరములు మాత్రమే. అంటే రాష్ట్ర సంఘానికి ఎన్నికలు 2007 ఫిబ్రవరిలో

RSBS

జరిపించవలసి యున్నది. 2010 సం॥ సగం అయిపోయినది. చాలా కాలంగా కార్యవర్గ సమావేశాలు కూడా జరుపలేదు. ఈ విషయం అధ్యక్షులు శ్రీ కేశవులు గారితో నేను మరియు శ్రీ చిత్తజల్లు నాగేశ్వరరావు గారు పలుమార్లు మాట్లాడాము. గత పాలకవర్గం అనగా శ్రీ బండి నరసింహారావు గారు, నేను ఇంకా ఇతర సభ్యులు కలిసి సంఘీయుల నుండి ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా సంఘాన్ని కాకినాడలో ఏర్పాటు చేసిన సందర్భంలో వివిధ సంఘీయులను కలిసి వసూలు చేసిన సొమ్ము సుమారు రూ.30,000-00 లు విశాఖపట్నం కెనరా బ్యాంకులో సేవింగ్సు ఖాతాలో నిల్వ యున్నవి. అన్‌క్లయిమ్‌డ్ డిపాజిట్‌గా బ్యాంక్‌వారు జమ చేసుకుంటారేమోనని భయపడుతున్నాను. రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యులు దయచేసి ఆలోచన చేసి రాష్ట్ర సంఘ వ్యవహారాలు చక్కదిద్ద వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

తే.27.06.2010 ది ని శ్రీశైలంలో రాష్ట్ర సూర్యబలిజ సంఘం సమావేశం జరుగుతుందని, రాష్ట్ర సంఘ పాలకవర్గ ఎన్నికలకు మహాజన సభ తేదీ, స్థలం నిర్ణయించుటకు తప్పనిసరిగా హాజరు కావాలని రాష్ట్ర సూర్యబలిజ సంఘ అధ్యక్షులు శ్రీ దాసరి కేశవులు గారు నోటీసు పంపించారు. నేను కూడా హాజరైనాను. ఉదయం అంతా శ్రీశైలం దేవస్థానం వారు అన్నదాన సత్రంకు ఇచ్చిన స్థలం చూచుట, అక్కడ సమావేశం నిర్వహించుట వంటి వాటికే సరిపోయింది. ఇక భోజనాలు అయిన తరువాత చాలా మంది వెళ్ళిపోయారు. కార్యవర్గ సమావేశం గూర్చి అడిగితే 'సరే కూర్చుందాం' అని లాడ్జి రూమ్‌లో కూర్చున్నాం. రాష్ట్ర సూర్యబలిజ సంఘం సర్వసభ్య సమావేశం, రాష్ట్రం నడిబొడ్డు అయిన విజయవాడలో పెడితే బాగుంటుందని నేను అన్నాను. కాని విశాఖపట్నంలో పెడితే బాగుంటుందని ప్రకాశం జిల్లా సూర్యబలిజ సంఘ అధ్యక్షులు శ్రీ సిద్ధాబత్తుని సూర్యప్రకాశరావు గారు మరి కొందరు అన్నారు. విశాఖపట్నంలో పెడితే విశాఖపట్నం సంఘం తరపున అతిథ్యం ఇవ్వలేమని, మా వంతు సహకారం అందిస్తామని విశాఖపట్టణ సూర్యబలిజ సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీ పువ్వుల సత్యకుమార్ అన్నారు. సరే విశాఖపట్నంలోనే జరిపించండి, సభాస్థలం, ఆహుతులకు భోజనాలు ఏర్పాటులు నేను చేస్తానని అన్నాను. సెప్టెంబరులో సమావేశానికి అనుకూలంగా యుంటుందని, సెప్టెంబరులో గాని, అక్టోబరు మొదటివారంలో గాని సర్వసభ్య సమావేశమునకు తేది నిర్ణయించుటకు రాష్ట్ర సంఘం అధ్యక్షుల వారికి అధికారం ఇచ్చుచు తీర్మానించడమైనది. ఇంతవరకూ నిర్ణయం తీసుకోలేదు. అసలు సమావేశం జరిపే ఉద్దేశ్యం ఉన్నదో ? లేదో? తెలియదు.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడ్డ తరగతుల కమీషన్ వారు, తే. 6.9.2010 ది ని విశాఖపట్నం వస్తున్నారని, వెనుకబడిన తరగతులు, ఇతర సంఘాల ప్రతినిధుల నుండి వినతులు, సలహాలు స్వీకరిస్తారని తెలిసి శ్రీ కేశవులు గారిని విశాఖపట్నం రమ్మనమని తెలియజేశాం. శ్రీ కేశవులు గారు, ఆయనతో పాటు ప్రకాశం జిల్లా సూర్యబలిజ సంఘం అధ్యక్షులు శ్రీ సిద్ధాబత్తుల సూర్యప్రకాశరావు గారు మరియు శ్రీ శివరామక్రిష్ణ గార్లు విశాఖపట్నం వచ్చారు.

RSBS

శ్రీ కేశవులు గారు బి.సి.కమీషన్‌కు ఇచ్చుటకుగాను తయారు చేసుకుని వచ్చిన వినతి పత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూర్యబలిజ సంఘం లెటర్ హెడ్ మీద వ్రాసుకుని వచ్చి, స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ అని ఇచ్చారు. రాష్ట్ర సూర్యబలిజ సంఘం రిజిష్టర్డు నెం.6291/2001 అనే రిజిష్టర్డు కాబడిన సంఘానికి అధ్యక్షునిగా తే.27.2.2005 ది నాడు ఎన్నిక కాబడి, ఆ పదవిలో ఉంటూ, మరో పేరుతో వినతి పత్రం ఇస్తే అది ఎంతవరకూ ఆమోద యోగ్యం అవుతుంది. మన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ సూర్యబలిజ సంఘం మరియు రాష్ట్ర సూర్యబలిజ సంఘం, రి.నెం.6291/2001 అనే రెండు సంఘాలున్నాయా అని ఎవరికైనా అనుమానం కలుగుతుంది.

శ్రీ దాసరి కేశవులు గారు అధ్యక్షునిగా ఎన్నుకోబడిన తరువాత వారి స్వగృహంలో మొట్టమొదటి కార్యవర్గ సమావేశం తే.13-3-2005 దిన నిర్వహించబడినది. శ్రీ కేశవులు గారు సంఘీయుల సమస్యల పట్ల, సంఘాల నిర్వహణలోను మంచి అవగాహన యున్నవారు. వారి అధ్యక్షతన రాష్ట్రసంఘం ఎంతో అభ్యున్నతి చెందుతుందని, రాష్ట్రంలో సంఘీయులనందరిని సమన్వయ పరచి, వివిధ పట్టణాలలో యున్న సంఘాలను ఏకతాటి పైకి తీసుకొని వచ్చి వాటికి దిశ నిర్దేశం చేయగలరని ఎంతగానో ఆశించాము. ప్రతి జిల్లాలోను కార్యక్రమాలు నిర్వహించగలరని ఆశించాము కాని, గడిచిన 5 సం॥లలో ఒక సర్వసభ్య సమావేశం కూడా నిర్వహించలేకపోయారు. పేరుకు ఏవో కొన్ని కార్యవర్గ సమావేశాలు జరిగినా వాటిల్లో అవసరమైన చర్చలు జరిగిన సందర్భములు లేవు. శ్రీ కేశవులు గారు తిరుపతి రమ్మంటే వెళ్ళాం. చీరాల రమ్మంటే వెళ్ళాం. విజయవాడలో సమావేశానికి హాజరయ్యాం. హైదరాబాదులో బి.సి.యాక్షన్ కమిటీకి మెమోరాండం ఇవ్వవలెనంటే కూడా వెళ్ళాం. ఇవి మినహా గతించిన 5 సం॥లలో సాధించినది ఏమి లేదు. కనీసం సంఘీయుల దగ్గరకు వెళ్ళినది లేదు.

సంఘీయులందరం శ్రీ కేశవులు గారికి ఈ విషయంలో కావలసిన తోడ్పాటును అందివ్వడానికి ఎప్పుడు సిద్ధంగా యున్నాము. ఇప్పటికైనా రాష్ట్ర సంఘానికి ఒక దిశానిర్దేశం చేయగలరని ఆశిస్తున్నాము. ఇంతే కాకుండా రాష్ట్ర సూర్యబలిజ సంఘం పాలక వర్గ సభ్యులు అందరం ప్రస్తుత రాష్ట్ర సంఘ పరిస్థితి అవలోకనం చేసి మంచి నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుచున్నాను.

చిత్తగించవలెను.

ఇట్లు

(జక్కుల హరిబాబు)

కోశాధికారి, రాష్ట్ర సూర్యబలిజ సంఘం